క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో చింతలముని స్వామి ఆరాధన



స్వాముల వారిని దర్శించుకుంటున్న భక్తులు

ఓర్వకల్లు: మండలంలోని నన్నూరు సమీపంలో రంగమిట్టపై వెలసిన చింతలముని స్వామి దేవస్థానంలో బుధవారం దశమి ఆరాధన మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా చింతలముని స్వామి, నల్లారెడ్డి స్వామి, మద్దిలేటయ్యస్వాములకు నైవేద్యాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం గ్రామంలోని ఆలయాల్లో పూజలు జరిపించి, గ్రామోత్సవం నిర్వహించారు.

నేడు పోలకల్‌లో హెల్త్ క్యాంప్

సి.బెళగల్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా గురువారం సి.బెళగల్ మండల పరిధిలోని పోలకల్ గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం (హెల్త్ క్యాంప్)ను ఏర్పాటు చేయడం జరుగుతుందని పీహెచ్‌సీ హరిచంద్రుడు తెలిపారు. గ్రామంలోని మెయిన్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్వహించే వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఉపాధి పనుల తనిఖీలపై గ్రామసభలు



పోలకల్‌లో నిర్వహిస్తున్న గ్రామసభలో పాల్గొన్న ఎంపీపీ బొంతల మునెప్ప

సి.బెళగల్: మండలంలోని గ్రామాలలో గత సంవత్సర కాలంగా జరిగిన ఉపాధి పనులపై జరుగుతున్న సమాజిక తనిఖీలపై ఎస్ఆర్పీ మల్లికార్జున బుధవారం గ్రామ సభలను నిర్వహించారు. మండలంలోని పోలకల్ గ్రామ సచివాలయం – 2 ఆవరణంలో ఏర్పాటు చేసిన గ్రామ సభకు ఎంపీపీ బొంతల మునెప్ప హాజరయ్యారు. సామాజిక తనిఖీ సిబ్బంది నివేదికలు సభలో చదివి వినిపించారు. అదే విధంగా సి.బెళగల్, పలుకుదొడ్డి, కంబదహాల్ గ్రామ పంచాయతీలలోనూ ఉపాధి పనుల తనిఖీలపై తనిఖీ అధికారులు గ్రామ సభలను నిర్వహించి తనిఖీల వివరాలను గ్రామస్తులకు చదివి వినిపించారు. కార్యక్రమంలో ఏపీఓ లక్ష్మన్న, ఈసీ పృథ్వీరాజ్, ఆయా గ్రామాల కార్యదర్శులు సునీల్‌రాణి, రఫి, శ్రీనాథ్, నాగరాజు, ముస్తక్‌బాష, టీఏలు, ఎఫ్ఏలు, సీనియర్ మేటీలు, సచివాలయ ఉద్యోగులు, తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయండి



బురాన్‌దొడ్డిలో నాడు నేడు పనులను పరిశీలిస్తున్న డీడీ శ్యామల

సి.బెళగల్: ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా మత్స్యశాఖ డీడీ, మండల ప్రత్యేకాధికారిణి శ్యామల సూచించారు. బుధవారం ఆమె మండలంలోని చింతమానుపల్లె, బురాన్‌దొడ్డి, బ్యాతోలి, పోలకల్ గ్రామాలలో పర్యటించారు. ఆయా గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. చింతమానుపల్లె, బురాన్‌దొడ్డి గ్రామాలలో అదనపు తరగతి గదులు, మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని ఇంజినీర్ అసిస్టెంట్లను డీడీ ఆదేశించారు. అదేవిధంగా బురాన్‌దొడ్డిలో వైద్య సిబ్బంది చేస్తున్న ఆరోగ్య సురక్ష సర్వేను డీడీ శ్యామల తనిఖీ చేశారు.

నేడు జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంప్

కోడుమూరు రూరల్ : ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంప్‌ను గురువారం కోడుమూరు గ్రామ సచివాలయం-4 పరిధిలోని కొండపేట ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ చంద్రశేఖర్ తెలిపారు. కార్యక్రమానికి కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. నాల్గవ సచివాలయ పరిధిలోని ప్రజలు హెల్త్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నేడు 'గడప గడపకు మన ప్రభుత్వం'

పాణ్యం: మండల పరిధిలోని కౌలూరు గ్రామంలో గురువారం గడప గపడకు-మన ప్రభుత్వం కార్యక్రం ఉంటుందని ఎంపీడీఓ దస్తగిరి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి హాజరవుతారని, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, అధికారులు తప్పని సరిగా పాల్గొనాలన్నారు.

- 'వై ఏపీ నీడ్స్ జగన్' అంశంపై పాణ్యం వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద గురువారం సమావేశం ఉంటుందని జెడ్పీటీసీ మాజీ సభ్యులు సద్దల సూర్యనారాయణరెడ్డి చెప్పారు. సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, పార్టీ నాయకులు హాజరుకావాలన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

- ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి



నన్నూరులో వృద్ధురాలికి కళ్ల అద్దాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

ఓర్వకల్లు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు వరమని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. నన్నూరులో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. అంగన్‌వాడీ వర్కర్లు ఏర్పాటు చేసిన పౌష్టికాహార ప్రదర్శనను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి పల్లెలో ఆరోగ్య సురక్ష శిబిరాలను ఏర్పాటు చేస్తున్నారన్నారు. సాధారణ జబ్బులతో పాటు, బీపీ, షుగర్, గుండె, కంటి సంబంధిత రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, మందులు, కళ్లజోళ్లు అందచేస్తున్నామన్నారు. అవసరమైతే ఆరోగ్య శ్రీ ఆసుపత్రులకు రెఫర్ చేసి, అక్కడ మెరుగైన వైద్యం అందిస్తామన్నారు. వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం లబ్ధిదారులకు కళ్ల అద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు రంగనాథ్‌గౌడు, ఎంపీపీ తిప్పన్న, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు శ్రీరెడ్డి చెన్నారెడ్డి, సర్పంచు బ్రహ్మయ్య, తహసీల్దార్ శివప్రసాద్‌రెడ్డి, ఎంపీడీఓ శివనాగప్రసాద్, వైద్యాధికారులు, స్థానిక నాయకులు పందిపాడు షరీఫ్, గఫార్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో అందరికీ ఆరోగ్యం



ఓపీలు నమోదు చేస్తున్న సచివాలయ సిబ్బంది

పాణ్యం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో ప్రతిఒక్కరికీ ఆరోగ్య సేవలు అందించడమే లక్ష్యమని ఎంపీడీఓ దస్తగిరి అన్నారు. బుధవారం మండలంలోని కౌలూరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదుగురు డాక్టర్ల బృందం, 30 మంది వైద్య సిబ్బందితో ఏర్పాటు చేసిన వైద్య సేవల కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. డాక్టర్లు సునీతా, రోహేలా, సునీల్ బాబు, అభిషేక్, రంజిత్‌కుమారి హాజరై పలువురికి వైద్య సేవలు అందించారన్నారు. కార్యక్రమంలో ఏపీయూఎఫ్ఐడీసీ డైరెక్టర్ మన్నె కరుణాకర్, మండల గ్రామ సచివాలయ కన్వీనర్ గుద్దేటి సుమంత్‌రెడ్డి, ఉమేష్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, బాలస్వామిరెడ్డి, మహానందిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష ప్రజలకు రక్ష

- డీఎంహెచ్ఓ డాక్టర్ రామగిడ్డయ్య



వైద్య శిబిరంలో మందులు అందిస్తున్న దృశ్యం

కల్లూరు: జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు రక్ష అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ రామగిడ్డయ్య అన్నారు. బుధవారం కొంగనపాడులో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సందర్శించి అక్కడ అందిస్తున్న సేవలపై ప్రజలను ఆరా తీశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ గ్రామీణ ప్రజలు వైద్యానికి ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఆరోగ్య సురక్ష పేరుతో గ్రామాల్లోనే వైద్య శిబిరాలను ఏర్పాటు చేసిందన్నారు. వైద్య శిబిరంలో ఇద్దరు పీహెచ్‌సీ డాక్టర్లు, ఇద్దరు స్పెషలిస్ట్ డాక్టర్లు సేవలు అందిస్తున్నారన్నారు. అన్ని రకాల వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు అందిస్తున్నామన్నారు. వైద శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ సువర్ణమ్మ, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కేశవరెడ్డి, ఎంపీడీఓ జీవీ రమణమూర్తి, ఈఓఆర్డీ రవికిశోర్, డాక్టర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష ప్రజారోగ్యానికి రక్ష

- మారుమూల పల్లెకు మెరుగైన వైద్యం సేవలు
- వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్



వృద్ధుడికి ఈసీజీ పరీక్షలు చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్

కర్నూలు సిటీ: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజారోగ్యానికి శ్రీరామ రక్ష అని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ పేర్కొన్నారు. వైద్య రంగంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని, దీంతో మారుమూల పల్లెల్లో సైతం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని గుర్తు చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా బుధవారం కర్నూలు మండల పరిధిలోని ఈ-తాండ్రపాడు గ్రామంలో నిర్వహించిన హెల్త్ క్యాంప్‌లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. వైద్య శిబిరంలో అందజేస్తున్న సేవలపై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. వివిధ రకాల జబ్బులకు వైద్య నిపుణులు పరీక్షలు నిర్వహించడంతోపాటు ఉచితంగా మందులు అందజేశారు. ప్రజలు హెల్త్ క్యాంప్‌కు తరలిరావడంతో ప్రాంగణం కిటకిటలాడింది. ఎమ్మెల్యే సైతం స్వయంగా ఓ వ్యక్తికి ఈసీజీ పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ గతంలో పేదల ఆరోగ్యం అంటే ప్రభుత్వాలు పట్టించుకునే వారు కాదని, అయితే దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకొచ్చి పేదలకు అండగా నిలిచారని గుర్తు చేశారు. తండ్రి అడుగు జాడల్లోనే తనయుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పరిధిని పెంచి ప్రజలకు అన్నిరకాల జబ్బులకు వైద్యం అందిస్తున్నారన్నారు. అదేవిధంగా పీహెచ్‌సీలను అభివృద్ధి చేయడంతోపాటు డాక్టర్లు, వైద్య సిబ్బందిని నియమించారన్నారు. ప్రత్యేకించి ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అందరి మన్ననలు పొందుతుందన్నారు. దీర్ఘకాలంగా అనారోగ్యానికి గురైన వ్యక్తులతోపాటు ఇంటికే పరిమితమైన వృద్ధులకు డాక్టర్లు ఇళ్ల వద్దకే వెళ్లి వైద్య సేవలందిస్తున్న తీరుపై ప్రజల నుంచి హర్షాతిరేకాలు వెల్లువెత్తుతున్నాయని చెప్పారు. అదేవిధంగా ప్రజల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా సీఎం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. వైఎస్ఆర్ కంటి వెలుగు ద్వారా పరీక్షలు చేయించుకున్న వారికి ఉచితంగానే కళ్ల అద్దాలు అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ వెంకటేశ్వరమ్మ, వైస్ ఎంపీపీ నెహెమ్యా, సర్పంచ్ బాలపీర, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు ధర్మవరం వాసు, ఎంపీడీఏ అజాంఖాన్, ఈఓఆర్డీ అనురాధ, పంచాయతీ కార్యదరి గోవిందు, వీఆర్ఓ శరభరాజు, స్థానిక వైఎస్ఆర్‌సీపీ నాయకులు శీను, దానమ్మ, వెంకటేశ్వర్లు, గోపాల్, ఆదాం, ప్రసాద్, విద్యాసాగర్, హనోక్, కృష్ణారెడ్డి, మద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోండి



ప్రజలకు ఉచిత మందుల పంపిణీ చేస్తున్న డీడీ శ్యామల, ప్రజాప్రతినిధులు, అధికారులు, వైద్యులు

సి.బెళగల్: గ్రామీణ పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మత్స్యశాఖ డీడీ, మండల ప్రత్యేకాధికారిణి శ్యామల సూచించారు. జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా బుధవారం మండల పరిధిలోని చింతమానుపల్లె గ్రామంలో అధికారులు ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్ ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా డీడీ హెల్త్ క్యాంప్‌లో అధికంగా నమోదవుతున్న ఆరోగ్య సమస్యలను వైద్యులు అడిగి తెలుసుకున్నారు. ఈసీజీ, కంటి పరీక్షలతో పాటు ఇతర వైద్య పరీక్షల తీరును పరిశీలించి వైద్య సిబ్బందికి సూచనలు చేశారు. రోగులకు ఉచితంగా మందులను డీడీతోపాటు మండల అధికారులు, డాక్టర్లు, సర్పంచ్ రోజా, ఎంపీటీసీ సభ్యురాలు రంగమ్మలతో కలిసి పంపిణీ చేశారు. అదేవిధంగా జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డీనేటర్ భాస్కర్ రెడ్డి హెల్త్ క్యాంప్‌ను తనిఖీ చేశారు. ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. హెల్త్ క్యాంప్‌లో 439 మందికి వైద్య సేవలు అందించినట్లు డాక్టర్ సునీత తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శ్రీనివాసులు, ఈఓఆర్డీ సందీప్, డాక్టర్లు మిథున్‌కుమార్ రెడ్డి, శ్రావణి, కేధార్‌నాథ్ గౌడ్, రోహిత్ రాఘవేంద్ర, కంటి వ్యాధి నిపుణుడు సంపత్, వైద్య అధికారులు ఆదినారాయణ, ఉమామహేశ్వరి, మంగమ్మ, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

కోటవీధిలో జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంప్



కోడుమూరులో జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపులో మందులు తీసుకుంటున్న దృశ్యం

కోడుమూరు రూరల్ : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రం కోడుమూరు కోటవీధిలో తహసీల్దార్ జయన్న, ఎంపీడీఓ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. వైద్య నిపుణులు ప్రజలకు బీపీ, షుగర్, కంటి, రక్త తదితర పరీక్షలు చేశారు. అదేవిధంగా రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 460 మందికిపైగా వైద్య సేవలు అందజేసినట్లు డాక్టర్లు తెలిపారు. సర్పంచ్ భాగ్యరత్న హెల్త్ క్యాంప్‌ను సందర్శించి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ప్రభుత్వం గ్రామీణ ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలందజేస్తుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సర్పంచ్ సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ శరభయ్య, వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ లాయర్ ప్రభాకర్, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీలు, గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీరీలు పాల్గొన్నారు.

చాలా చక్కని కార్యక్రమం



గతంలో ఆరోగ్యం బాగా లేదంటే ప్రభుత్వ జనరల్ హాస్పటల్‌లో మాత్రమే చూపించుకునే వాళ్లం. ఈ ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ పథకంతో పేదవాడు కూడా పెద్ద పెద్ద హాస్పిటల్‌లో చికిత్స చేయించుకుంటున్నారు. ఆరోగ్యశ్రీ వల్లే ఈ రోజు నేను బ్రతికాను. గుండెపోటుకు గురైతే వెంటనే హాస్పిటల్‌కు వెళ్లగా ఎంతో విలువైన చికిత్స పైసా లేకుండా ఉచితంగా చేశారు. గ్రామంలోకే వచ్చి పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇచ్చే కార్యక్రమం చాలా బాగా ఉంది. సీఎంకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలపాలి.

– పి.మహమ్మద్ హుసేన్, ఈ-తాండ్రపాడు వాసి

ఊర్లోనే వైద్య పరీక్షలతో సంతోషకరం



చిన్నపాటి ఆరోగ్య సమస్య వచ్చిందటే చాలు గతంలో కర్నూలుకు వెళ్లాల్సి వచ్చేది. ఒక రోజు పని బంద్ చేసుకొని వెళ్లాల్సి వచ్చేది. ఊళ్లోనే వైద్య పరీక్షలు చేయడం సంతోషకరం. నేను ఈసీజీ పరీక్ష చేయించుకున్నా. చాలా బాగా చేశారు. చాలా మంది బీపీ, షుగర్ వంటి పరీక్షలు చేయించుకున్నారు. ఇలాంటి వైద్య శిబిరాలు తరుచూ నిర్వహిస్తే బాగుంటుంది.

– మధు, ప్లంబర్, ఈ-తాండ్రపాడు

వృద్ధులకు విలువైన సాయం



గ్రామాల్లో వైద్య శిబిరం ఏర్పాటు వృద్ధులకు విలువైన సాయం చేసినట్లే. డాక్టర్లు చాలా శ్రద్ధగా వైద్య పరీక్షలు చేస్తున్నారు. నాకు కంటి, బీపీ, షుగర్ పరీక్షలు చేసి ఉచితంగా మందులు కూడా ఇచ్చారు. చాలా సంతోషంగా ఉంది. వయసు పైబడిన మాలాంటి వృద్ధులకు జగనన్న ఆరోగ్య సురక్ష పథకం వరం. ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

– కె.నవారన్న, ఈ-తాండ్రవాడు

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



లబ్ధిదారులకు బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే

ఓర్వకల్లు: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కాటసాని బుధవారం మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో రెండో రోజు పర్యటించారు. ఓసీ, బీసీ కాలనీలు, కొత్త బిల్డింగ్‌లలో ఇంటింటికి వెళ్లి పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నాలుగేళ్లలో ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలు, పారదర్శకమైన పాలన గురించి ప్రజలకు వివరించారు. ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. మరి కొందరు పింఛన్లు మంజూరు చేయాలని కోరారు. వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు శ్రీరెడ్డి చెన్నారెడ్డి, ఎంపీపీ తిప్పన్న, జెడ్పీటీసీ సభ్యుడు రంగనాద్‌గౌడు తదితరులు పాల్గొన్నారు.

లింగాకర్షక బుట్టలతో ప్రయోజనం



పత్తి పంటను పరిశీలించి రైతులతో మాట్లాడుతున్న శాస్త్రవేత్త, ఏఓ

గడివేముల: పత్తి పంటలో గులాబీరంగు పురుగు ఉధృతిని నివారించేందుకు లింగాకర్షక బుట్టలతో ఎంతో ప్రయోజనం చేకూరుతుందని జిల్లా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్త డాక్టర్ రామకృష్ణారావు సూచించారు. బుధవారం మండల కేంద్రంతో పాటు బిలకలగూడూరు, బూజునూరు గ్రామాల్లో పత్తి పంటలో గులాబీరంగు పురుగు నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గులాబీరంగు పురుగు నివారణకు ఎకరాకు 8–10 లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. మగపురుగులు వాటిని ఆకర్షించడంతో పురుగు ఉధృతిని తగ్గించవచ్చన్నారు. పత్తి పంటలో వేపనూనే పిచికారీ చేయడంతో పురుగు తినడానికి వికారంగా, గుడ్డు నుంచి పురుగు రాకుండా నిరోధించవచ్చన్నారు. ఎకరానికి 15–20 నీలిరంగు అట్టలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఓ హేమసుందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు



కార్యక్రమంలో మాట్లాడుతున్న సీఐ మన్సురుద్దీన్

కోడుమూరు రూరల్ : ప్రతిఒక్కరూ ప్రశాంత జీవనం సాగించాలని, గొడవలకు పాల్పడితే ఎంతటివారైనా కఠిన చర్యలు తప్పవని కోడుమూరు సీఐ మన్సురుద్దీన్ హెచ్చరించారు. మండలంలోని రౌడీషీటర్లకు బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ శ్రీనివాసులుతో కలిసి సీఐ కౌన్సెలింగ్ ఇచ్చారు. సీఐ మాట్లాడుతూ రౌడీషీటర్లపై పోలీసుల ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. ప్రజల ప్రశాంత జీవనానికి ఇబ్బంది కలిగిస్తే కేసులు నమోదు చేస్తామని, జేలుకు పంపిస్తామని హెచ్చరించారు. సమస్యలు తలెత్తినప్పుడు సామరస్యంగా పరిష్కరించుకోవాలని, అసమ్మతిగా ఉంటే పోలీసులు దృష్టికి తేవాలని సూచించారు. ప్రత్యేకించి రౌడీషీట్లు ప్రశాంత జీవానాన్ని అలవర్చుకుని, సమాజంలో గౌరవంగా జీవనం సాగించాలని ఈ సందర్భంగా సీఐ సూచించారు.

ప్రజలతో మమేకమై పార్టీని బలోపేతం చేయండి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి,



హాజరైన సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, ప్రజాప్రతినిధులు

- మంచి పరిపాలన, సకాంలో వర్షాలు పడాలంటే 2024లో జగనన్ననే గెలిపించండి
- తెలుగుదేశం నాయకులు మభ్యపెట్టే మాటలు నమ్మొద్దు
- ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

గడివేముల: ప్రజలతో మమేకమై పార్టీని బలోపేతం చేయాలని వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని రాజరాజేశ్వరి పాఠశాల సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, గృహసారథులు, ప్రజాప్రతినిధులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ మంచి పరిపాలన, సకాంలో వర్షాలు పడాలంటే 2024లోనూ జగనన్ననే గెలిపించుకోవాల్సిన అవసరముందన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు మభ్యపెట్టే మాటలు నమ్మొద్దని సూచించారు. 2014 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను చంద్రబాబు నెరవేర్చలేదన్నారు. వారి హయాంలో జన్మభూమి కమిటీల పేరుతో ప్రజలను దోచుకున్నారన్నారు. వారి అవినీతి పెరిగి పోవడంతో వాన దేవుడు కూడా ముఖం చాటేశాడన్నారు. మన ప్రభుత్వంలో ప్రతి పథకం పారదర్శకంగా అర్హులందరికీ అందుతుందన్నారు. ఎలాంటి కుల, మత, రాజకీయాలకు తావు లేదన్నారు. జగనన్న పాలన ధర్మ పాలన కాబట్టే వర్షాలు కూడా బాగా పడుతున్నాయన్నారు. వలంటీరు, సచివాలయ వ్యవస్థలతో పాలన ప్రజల వద్దకే తీసుకొచ్చామన్నారు. ప్రతి పేదవాడి ఇంటి వద్దకే మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయన్నారు. నాలుగునన్నర ఏళ్లలో కోట్లాది రూపాయలు నేరుగా వివిధ పథకాల ద్వారా పేదల ఖాతాలకే జమ అయ్యాయన్నారు. ఈనెల 11 నుంచి పార్టీ ఆధ్వర్యంలో ప్రత సచివాలయాన్ని తనిఖీ చేసి గ్రామంలో ఇంకా ఎవరైనా అర్హత ఉండి సంక్షేమ పథకం అందకపోతే గుర్తించి అందించేందుకు కృషి చేయాలన్నారు. నాలుగేళ్లలో ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు వివరించి, వచ్చే ఎన్నికల్లో మరోసారి గెలిపించాలని కోరాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు ఆర్‌బీ చంద్రశేఖరరెడ్డి, ఎంపీపీ నాగమద్దమ్మ, సింగిల్‌విండో చైర్మన్ పోగుల చంద్రశేఖరరెడ్డి, పార్టీ మండల ఆధ్యక్షుడు శివరామిరెడ్డి, వైస్ ఎంపీపీ కాలునాయక్, ఎంపీటీసీలు మద్దమ్మ, శ్రీనివాసరెడ్డి, మహేశ్వరరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ నాగేశ్వరరెడ్డి, సర్పంచ్‌లు రామ్మోహన్‌రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

సాగునీటి డిస్ట్రిబ్యూటర్ ధ్వంసం

సి.బెళగల్: మండలంలోని కంబదహాల్ గ్రామం దగ్గర మాలసోమపురం సాగునీటి కాలువ డిస్ట్రిబ్యూటర్‌ను కొంతమంది ధ్వంసం చేయడంతో నీరు పొల్లాల్లో పారి పంటలకు నష్టం కలిగింది. గ్రామానికి చెందిన కొంతమంది ఎల్ఎల్‌సీ వచ్చే సాగునీటి కాలువ డిస్ట్రిబ్యుటర్‌ను ధ్వంసం చేసి, తమ పొలాలకు నీటిని మళ్లించుకోవడంతో ఎక్కువ మొత్తంలో నీరు వృథాగా పోతుంది. దీనితో దాదాపు 15 ఎకరాల వరకు తాము సాగు చేసుకుంటున్న పత్తి పంట పొలాలపై నీరు వెళ్లడంతో దెబ్బతింటున్నాయని బాధిత రైతులు యాదగిరి, చిన్న మల్లయ్య, పెద్ద మద్దిలేటి ఆరోపించారు. ఇరిగేషన్ అధికారులు స్పందించి, డిస్ట్రిబ్యుటర్ ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకుని, కాలువకు మరమ్మతులు చేయించాలని బాధిత రైతులు కోరుతున్నారు.

ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే చర్యలు

సి.బెళగల్: అనుమతులు లేకుం ఇసుకను అక్రమంగా రవాణా చేసే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని ఎస్ఐ పీరయ్య హెచ్చరించారు. బుధవారం ఆయన పోలీస్ సిబ్బందితో కలిసి మండలంలోని గ్రామాలలో గస్తి నిర్వహించారు. ఇనగండ్ల గ్రామంలో తుంగభద్ర నది నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

నేడు గూడూరులో జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంప్

గూడూరు: మండల కేంద్రం గూడూరు బాలికల హైస్కూల్ ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తారని, ఉచితంగా అందజేస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

క్రీడాకారిణికి అభినందనలు



విద్యార్థినిని అభినందిస్తున్న ఎమ్మెల్యే సుధాకర్

కర్నూలు సిటీ: స్కూల్‌గేమ్స్ పోటీల్లో ఈ-తాండ్రపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని తబుసుం ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థినిని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అభినందించారు. హెచ్ఎం లక్ష్మిశైలజ మాట్లాడుతూ తమ విద్యార్థిని తబుసుం వాలీబాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో పీఈటీ బి.జయగణపతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.